


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 38 | 17-04-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

**లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు**

**డివిజన్ కోరిన విపక్ష సభ్యులు.. స్పీకర్ అంగీకరాం**

**సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి**

దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు.

2



## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

**కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం**

**కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్**

**విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా**

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు.

2



## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు.

2



- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

వివరాలు 2లో..

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం



మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు.

లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు



**డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఎపి విభజనపై వ్యాఖ్యలు**

లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు.

వార్త 2లో

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.



తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్‌ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.



## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

**ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు**

**మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు.

వార్త 2లో



## పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

2

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

## ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు

**బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్**

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించగా.. కేంద్రమంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

### లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు

### డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకరాం

### సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

### కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం

### కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్

### విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

### మహిళా బిల్లుపై ఎంఐఎం

### ఎంపి అసదుద్దీన్ అక్కసు

**న్యూఢిల్లీ,**

పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

### ఇందులో ఎలాంటి రాజకీయం లేదు

### 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు

### వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత

### చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం

### ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు

### ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది

### దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు

### ఉత్తరాది, దక్షిణ్యాది అంటూ విభజన తేవద్దు

### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

### మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా




చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

### డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య

### రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం

### కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఎపి విభజనపై వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటిష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రీడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

### ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు

### మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి స్జబెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు స్జబెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ది పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదఅని రామచందర్ రావు అన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

### రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో మరింత పెరగనున్న ఎండలు

### మేడ్చల్, హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్,**

మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయటకు వెళ్లొద్దంటున్న వైద్య నిపుణులు తెలంగాణలో భానుడు భగభగలాడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో వాతావరణ శాఖ అత్యంత కీలకమైన హెచ్చరికలను జారీ చేసింది. ముఖ్యంగా నేడు, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీల వరకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.


## పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

### తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు పక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు.

# జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16:**

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని ఇందారం ఎక్స్ రోడ్డు వద్ద అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా సీట్ బెల్ట్ ధరించడం పై వాహన దారులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు సిహెచ్ రంజిత్ రెడ్డి, ఏ కిషోర్ చంద్రా రెడ్డి, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, షేక్ ఖాసీం, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు కే సూర్య తేజ, జి సాయి లెనిన్, రణ శ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో నో హెల్మెట్ - నో ఎంట్రీ నిబంధన కఠినంగా అమలు







**మందమర్రి, ఏప్రిల్ 16 అక్షర కలం:**

పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్, మండల తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో, పెట్రోల్ బంక్ లలో ఇకపై నో హెల్మెట్ – నో ఎంట్రీ నిబంధనను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని మందమర్రి సిఐ పర్సా రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ పోలీస్ శాఖ ప్రభుత్వ కార్యాలయాల్లో నో హెల్మెట్ – నో ఎంట్రీ వంటి కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రావాలని లేని పక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీస్ సిబ్బంది, అందరు విధిగా హెల్మెట్ ధరించి, ఆదర్శంగా నిలవాలని సూచించారు. అరైవ్ అలైవ్ లక్ష్యం సురక్షిత ప్రయాణం, సుఖమైన జీవితం అని, ఈ నినాదంతో ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధన పాటించాలే ప్రజలను చైతన్య పరచడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ గోపతి నరేష్, పట్టణ పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16:**

వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని బెల్లంపల్లి ఏసిపి వి కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తాళ్ల గురజాల సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి, తగు ఏర్పాట్ల చేయడం, ప్రమాదం జరిగే ప్రాంతాలలో సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, వాహనాలను నియంత్రించడం జరుగుతుందన్నారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ, వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదన్నారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయస్సు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చునన్నారు.



# రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం

## జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం

## జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండ చూడాలి

## ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి

## -తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్: అక్షర కలం**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో నిర్వహించాల్సిన మహా సభలను మే 15లోగా నిర్వహించాలని మరికొన్ని జిల్లాల సభలను జూన్ 15 లోపు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు.




అంతకుముందు మూడు మాసాల కాలంలో ప్రమాదాలు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేశన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఐజేయు ప్లీనరీలో చేసిన తీర్మానం మేరకు హైదరాబాద్ లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సును ఏర్పాటు చేయాలని, జాతీయ న్యూస్ పేపర్స్ కన్ఫడరేషన్ జాతీయ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని తీర్మానించారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణ చేసేందుకు గాను, సీనియర్ పాత్రికేయులతో త్రిసభ్య కమిటీని నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశ నిర్వహణకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆతిథ్యాన్ని ఇచ్చింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

## లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి

## మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు

## చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు

## లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు

**న్యూఢిల్లీ,**

కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.




వరంగల్ జిల్లా రాజ పత్రము నెం. 19 /వరంగల్/2026, తేది: 09-04-2026

శ్రీయుత జిల్లా కలెక్టర్ , వరంగల్ వారి ఉత్తర్వు నెం. జి./ 2385 / 2022, తేది: 09-04-2026

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము**
**రెవెన్యూ (భూ సేకరణ) శాఖ**
**కలెక్టర్ వరంగల్ జిల్లా**
**ప్రాథమిక ప్రకటన**
**ఫారం - VI**

**(భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం -30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ - 1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017))**

అర్.సి. నెం. బి/584/2026 తేది: 30.03.2026

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం, వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట గ్రామము మరియు మండలంలో గల ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 3-32 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా 5L-3L-4L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ నిర్మాణం కొరకు, ఈ దిగువ చూపిన భూములు అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం -30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ 1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 63 ఇరిగేషన్ & కాడ్ తేది: 29-07-2017 ద్వారా ఈ యొక్క (JCRDLIS) ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం -30/2013 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) లోని సెక్షన్ 10 ఎ లోని నిభందనలు అనుసరించి చాప్టర్-2 లోని సామజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయింప బడినది.

కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలంలో గల వర్ధన్నపేట గ్రామము మరియు మండలంలో ఉన్న విస్తీర్ణం ఎ. 3-32 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారిచేయనైనది.

**షెడ్యూల్**

| క్రమ సంఖ్య | సర్వే నెం/ ఇంటి నెం | యాజ మాన్యపు హక్కు | భూమి రకం | భూ సేకరణ చేయు విస్తీర్ణము | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు కట్టడములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 2093 | పట్టా | మెట్ట | 0-15 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తూళ్ల జ్యాన్సెస్ తండ్రి చంద్రయ్య | |
| 2 | 2094 | పట్టా | మెట్ట | 0-15 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తుమ్మ లక్ష్మి భర్త కనకయ్య జలగం రాజు తండ్రి వెంకటయ్య జలగం రవి తండ్రి వెంకటయ్య | |
| 3 | 2095 | పట్టా | మెట్ట | 0-24 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తుమ్మ లక్ష్మి భర్త కనకయ్య వెల్మకంటి లక్ష్మి భర్త వెంకటయ్య అయిత కొంరమ్మ భర్త కొంరయ్య బరిగెల మహేంద్రమ్మ భర్త దయాకర్ వేల్పుకొండ మరియా భర్త ప్రేమ్ కుమార్ | |
| 4 | 2098 | పట్టా | మెట్ట | 0-03 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తూళ్ళ కొంరయ్య తండ్రి చంద్రయ్య | |
| 5 | 2096 | పట్టా | మెట్ట | 0-19 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** శ్యామల బాల్ రెడ్డి తండ్రి బుర్రా రెడ్డి | |
| 6 | 2110 | పట్టా | మెట్ట | 0-05 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** పారనంది అంబేద్కర్ తండ్రి సామేల్ | |
| 7 | 2169 | పట్టా | మెట్ట | 0-25 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తుమ్మల సునీత భర్త కుమార స్వామి యెర్వ శివరెడ్డి యెర్వ పాపిరెడ్డి | |
| 8 | 2112 | పట్టా | మెట్ట | 0-07 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తానుగుండ్ల శౌరెడ్డి తండ్రి చిన్నపురెడ్డి శ్యామల భాస్కర్ రెడ్డి తండ్రి ఇన్నా రెడ్డి | |
| 9 | 2107 | పట్టా | మెట్ట | 0-22 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తానుగుండ్ల శౌరెడ్డి తండ్రి చిన్నపురెడ్డి శ్యామల బాల తరుణ్ రెడ్డి తండ్రి చిన్నపు రెడ్డి | |
| 10 | 2106 | పట్టా | మెట్ట | 0-02 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** తానుగుండ్ల బాల్ రెడ్డి తండ్రి చిన్నపు రెడ్డి | |
| 11. | 2113 | పట్టా | మెట్ట | 0-15 | **పట్టేదారులు (భూభారతి ప్రకారం)** దుగ్గిమ్పుడి రాణి | |
| | | | | | భర్త చిన్నపు రెడ్డి | |
| | | | మొత్తం | 3-32 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013(నెం.30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టరు, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు 'చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

**భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి** వరంగల్
**అదనపు కలెక్టర్ (రెవిన్యూ)** వరంగల్
**జిల్లా కలెక్టర్,** వరంగల్

DIPR RO :55/LA-PP/Advt/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

## దేశానికి దిశ చూపేలా

# బిల్లులపై చర్చించాలి

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది.



డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఒక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలి

### 10వ రోజుకు చేరిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల పోరాటం

మందమర్రి, ఏప్రిల్ 16 అక్షర కలం:



గత రెండు నెలలుగా ఉపాధి కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న ఏరియాలోని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో ఏరియా జిఎం మానవత దృక్పథంతో ఆలోచించి, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు విధులు కల్పించాలని కోరుతూ, గత పది రోజులుగా ఎస్సికేఎస్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డులు చేస్తున్న పోరాటం గురువారం పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏరియాలోని కాసీపేట గనిపై ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు ప్లకార్డులు ధరించి, శాంతియుతంగా నిరసన తెలియజేశారు. సెక్యూరిటీ గార్డుల పోరాటానికి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పందించి, ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని, ఏరియా జిఎం తో చర్చించి, సెక్యూరిటీ గార్డులకు న్యాయం జరిగే విధంగా, ఎలాంటి షరతులు లేకుండా, వారిని విధుల్లోకి తీసుకునే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు అధికారులు, మంత్రి వివేక్ లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా "వసంత్ పాటేల్" బాధ్యతల స్వీకరణ

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం
### -కక్షీదారులకు సత్వర న్యాయమే లక్ష్యం
### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వసంత్ పాటేల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయనకు నల్లగొండ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్‌లో వసంత్ పాటేల్ కి స్వాగత సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో వసంత్ పాటేల్ సూర్యాపేట, భువనగిరి, వికారాబాద్, మహబూబాబాద్ జిల్లాల్లో న్యాయమూర్తిగా సేవలు అందించారు.

### -న్యాయమూర్తి కె. కవితకు సత్కారం...



ఇదే కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా కోర్టు జడ్జి (4వ అదనపు జిల్లా జడ్జి)గా పనిచేస్తున్న కె. కవిత కు పదోన్నతి లభించింది. ఆమె అదే జిల్లాలో మొదటి అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆమెను కూడా ఘనంగా సత్కరించారు.

### మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత...

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ మాట్లాడుతూ..న్యాయవాదులతో సమన్వయం చేసుకుంటూ కక్షీదారులకు సత్వర న్యాయం అందేలా కృషి చేస్తాను. జిల్లా న్యాయస్థాన ఆవరణలో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం. న్యాయవాదుల వృత్తిపరమైన సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే సానుకూలంగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పజూరి స్వామి గౌడ్,నూకల




సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి. ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ ఎన్. ప్రసన్నకుమార్, లైబ్రరీ సెక్రటరీ రామకృష్ణ, సభ్యులు గుర్రం వెంకటరెడ్డి, జెనిగల రాములు, పందుల సైదులు, కేఎన్. కుమార్,నాంపల్లి భాగ్యమ్మ ఎం.ప్రగతి దువ గీత, సీనియర్ న్యాయవాదులు కట్టా ఆనంత రెడ్డి, జి.జవహర్ లాల్, జీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లో సాంకేతిక వినియోగదారులకు సన్మానం





యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి హాజరు శాతం నమోదు చేసిన క్షేత్ర సహాయకులను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఉపాధిహామీ పథకం అమలులో జిల్లాలో ఆదర్శంగా నిలుస్తూ, పనివారి సమీకరణలో మరియు ఆన్ లైన్ లో సాంకేతిక వినియోగతతో హాజరు నమోదు లో విశేష ప్రతిభ కనబర్చిన క్షేత్ర సహాయకులను ఈరోజు ఘనంగా సన్మానించారు.ఎన్ ఎం ఎం ఎస్ ఆప్ ద్వారా గరిష్ట స్థాయిలో హాజరు నమోదు చేయడం ద్వారా పారదర్శకత, బాధ్యతాయుతతను పెంచిన ఫీల్డ్ అసిస్టెంట్లు జిల్లా స్థాయిలో అగ్రగాములుగా నిలిచిన నారాయణపూర్, తుర్కపల్లి, గుండాల, రాజపేట, చౌటుప్పల్, ఆలేరు, మరియు భువనగిరి మండలాలకు చెందిన క్షేత్ర సహాయకులు గంటా నర్సింహ, ఉడుగు వెంకటేష్, గడిపే ఇంద్రయ్య, వి. మల్లేష్, గుండెబోయిన సుజాత, బి. శ్రీను, షేక్ హుస్సేన్, పాలడుగు యాదయ్య, కె. గోపాల్, ఎండి సోనీ, దుబ్బాక నర్సింహ, ఉడుగుల శ్రీనివాస్, నర్సింహ బొల్లేపల్లి గారికి ప్రతి ఒక్కరికీ ?1000 నగదు బహుమతి అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ,"సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ, గ్రామీణాభివృద్ధికి తోడ్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. వారి కృషి వల్ల ఉపాధి హామీ పథకం మరింత బలోపేతం అవుతోంది" అని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు పథకం విజయానికి ప్రధాన బలంగా నిలుస్తున్నారని అన్నారు. ఎక్కువ మంది కార్మికులతో పనులు నిర్వహించడం మాత్రమే కాకుండా, ఎన్ ఎం ఎం ఎస్ ఆప్ ద్వారా హాజరు నమోదు చేయడం ద్వారా పారదర్శకతను పెంచుతున్నారని అన్నారు .ఈ విధమైన ఉత్తమ పనితీరు జిల్లాలోని ఇతరులకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీ ఆర్ డీఓ సురేశ్ , అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి గారు , ఏపీడీ నవీన్ కుమార్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఏసీబీ వలలో దేవరకొండ విద్యుత్ శాఖ ఏడీఈ

### 30 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అధికారి

### రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు

అక్షరకలం దేవరకొండ

నియోజకవర్గ కేంద్రమైన దేవరకొండలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ ) అధికారులు భారీ మెరుపు దాడి నిర్వహించారు. ఒక అధికారిక పనిని పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడిఈ ) సిరికొండ సైదులు గురువారం ఏసీబీ అధికారులకు రెడ్







హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.


### ఘటన వివరాల్లోకి వెళ్తే..

గత ఏడాది అక్టోబర్ 29న సంభవించిన భారీ వర్షాలు, తుఫాను కారణంగా కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 ఖఎ విద్యుత్ లైన్ తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ లైన్ పునరుద్ధరణ పనులను ఒక కాంట్రాక్టర్ పూర్తి చేశారు. ఆ పనులకు సంబంధించిన 10 లక్షల రూపాయల బిల్లును ప్రాసెస్ చేసి, ఉన్నతాధికారులకు ఫార్వార్డ్ చేయాల్సి ఉండగా, అందుకు ప్రతిఫలంగా ఏడీఈ సైదులు 30,000 రూపాయల లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు గురువారం తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుండి 30 వేల రూపాయల నగదు తీసుకుంటుండగా, ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. అవినీతికి పాల్పడిన ఏడీఈ సైదులును అరెస్ట్ చేసిన అధికారులు, ఆయనను హైదరాబాద్ నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ మేరకు ఏసీబీ పీఆర్వో ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# టీ20లో విరాట్ కోహ్లీ రికార్డ్

మేషిన్ విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్.

ముంబై: రన్ మేషిన్ విరాట్ కోహ్లీ 2026లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ 4 వేర్వేరు జట్లపై వెయ్యికి పైగా పరుగులు చేశాడు. కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై 1174 పరుగులు చేయగా, పంజాబ్ కింగ్స్‌పై 1159 పరుగులు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై కూడా వెయ్యికి పైగా పరుగులు చేసి సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరుగుతున్న మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ ముంబై ఇండియన్స్‌పై 922 పరుగులు చేశాడు. ఇతర టోర్నీలలోనూ ముంబైపై పరుగులు చేశాడని తెలిసిందే. ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు పూర్తి చేయడానికి ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 78 పరుగులు చేయాల్సి ఉంది. చరిత్రలో 8 వేలు లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే.





# కొత్త వివాదంలో చిక్కుకున్న యుజ్వేంద్ర చాహల్

టీమిండియా లెగ్ స్పిన్నర్, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2026లో ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. బోల్డ్ నటిగా పేరు తెచ్చుకున్న తానియా ఛటర్జీ.. చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో పర్సనల్ మెసేజ్ పంపాడంటూ సంచలన ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె తన ఫోన్‌ను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ.. చాహల్ తన ఫోటోకు స్పందిస్తూ .."ఆప్ క్యూట్ హో" (మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు) అని మెసేజ్ చేసినట్లు పేర్కొంది. ఉల్లు, గందీ బాత్ వంటి ఓటీటీ సిరీస్‌ల ద్వారా పాపులర్ అయిన తానియా ఛటర్దీ.. ఈ విషయాన్ని కెమెరాల ముందు బయటపెట్టారు. చాహల్ పంపిన మెసేజ్ ను తాను చాలా ఆలస్యంగా చూశానని.. అందుకే చాహల్‌కు రిప్లై ఇవ్వదని తానియా వివరించారు.

# ఐపీఎల్ నుంచి రోహిత్ శర్మ ఔట్.. !?

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హాంస్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

# సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంట్టంల్గ÷నర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా' పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

# జననాయగన్'ను పైరసీ వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

కోలీవుడ్ అగ్రకథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జననాయగన్'ను పైరసీ భూతం వేధిస్తోన్న విషయం తెలిసిందే. విడుదలకు ముందే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చిత్రబృందం ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. ఆరుగురుని అరెస్ట్ చేశారు. దీనిపై చిత్రబృందం తరఫు లాయర్ పోస్ట్ పెట్టారు సినిమాను లీక్ చేసినందుకు సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసింది. సోషల్ మీడియా వేదికగా లీకైన సీన్‌లను ఏ రూపంలోనైనా డౌన్‌లోడ్ చేసినా, షేర్ చేసినా వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. పైరసీని ఫార్వర్డ్ చేసిన వ్యక్తులను కూడా గుర్తించి తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటాం అని నోటీసులు విడుదల చేశారు. కొన్ని డిజిటల్ పరికరాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పైరసీని షేర్ చేస్తోన్న 300 సోషల్ మీడియా లింక్‌లను తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. విజయ్ చివరి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ సర్టిఫికెట్ ప్రక్రియలో జాప్యం కారణంగా విడుదలపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో సినిమా లీక్ కావడంపై మూవీ టీమ్‌తో పాటు ఇండస్ట్రీ మొత్తం ఆందోళన వ్యక్తం చేస్తోంది. చిరంజీవి, కమల్‌హాసన్, రజనీకాంత్ వంటి అగ్రతారలు విజయ్‌కు మద్దతుగా నిలిచారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎస్‌బిఐలో "మాయాజాలం"

## అధికారుల కళ్లుగప్పి రూ. 2.65 కోట్ల లూటీ

## స్టేట్ బ్యాంక్‌లో స్టేట్ లెవల్ స్కామ్.. కాంట్రాక్ట్ ఉద్యోగి చేతివాటం.!

## నిద్రపోతున్న అధికారులు.. నిలువు దోపిడీకి గురైన బ్యాంక్

## బ్యాంకులో మీ సొమ్ము భద్రమేనా? స్కామ్ లో రేపుతున్న ప్రశ్నలివే.!

## కాంట్రాక్ట్ ఉద్యోగికి కోట్ల దోపిడీ చేసేంత 'స్వేచ్ఛ' ఎవరిచ్చారు.?

**అక్షరకలం దేవరకొండ**

నమ్మిన బంటే నట్టేట ముంచాడన్నట్లుగా.. బ్యాంక్ నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి ఏకంగా కోట్ల రూపాయల సొమ్ముకు రెక్కలు తొడిగాడు. దేవరకొండ ఎస్బీఐ బ్రాంచ్‌లో వెలుగు చూసిన ఈ రూ. 2.65 కోట్ల భారీ స్కామ్ ఇప్పుడు నియోజకవర్గంలో సంచలనంగా మారింది.

**అసలేం జరిగింది?**

ఈ స్కామ్ వెనుక ఉన్న సూత్రధారి ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఇతను దేవరకొండ ఎస్బీఐలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేసేవాడు. బ్యాంకు కార్యకలాపాలపై పట్టు సాధించిన ఇతను, అధికారుల పర్యవేక్షణ లోపాన్ని తన పెట్టుబడిగా మార్చుకున్నాడు.

**గురి పెట్టిన ఖాతాలు...**

కాంట్రాక్టు ఉద్యోగి ముందుగా హైదరాబాద్‌లోని పంజాగుట్ట, కరీంనగర్, మంచిర్యాల వంటి ప్రాంతాల్లో ఎవరూ పెద్దగా వాడని (డొర్మాంట్ /ఇనాక్టివ్ ) బ్యాంకు ఖాతాలను టార్గెట్ చేశాడు. వాటి వివరాలను గుట్టుచప్పుడు కాకుండా సేకరించాడు.

**నంబర్ మార్పిడి - సొమ్ము దారి మళ్లింపు...**

ఆయా ఖాతాదారుల ఫోన్ నంబర్ల స్థానంలో తన మొబైల్ నంబర్‌ను అనుసంధానించాడు. దీనివల్ల బ్యాంక్ నుండి వచ్చే అలర్ట్స్ అన్నీ అతనికే వచ్చేలా సెట్ చేసుకున్నాడు. అధికారుల కంప్యూటర్లను, వారి లాగిన్ ఐడీలను తస్కరించి దాదాపు రూ. 2,65,55,268 తన బంధువులు, స్నేహితుల




ఖాతాల్లోకి మళ్లించాడు.

**బాగోతం బయటపడింది ఇలా..**

అంతా సాఫీగా సాగిపోతుందనుకున్న తరుణంలో పంజాగుట్ట బ్రాంచ్‌కు చెందిన ఓ ఖాతాదారుడు తన అకౌంట్ నుంచి డబ్బు డెబిట్ అయినట్లు గుర్తించాడు. అతను బ్యాంకు అధికారులను నిలదీయడంతో దర్యాప్తు మొదలైంది. తీగ లాగితే డొంక కదిలినట్లుగా.. ఆరా తీసిన అధికారులకు దేవరకొండ బ్రాంచ్ నుంచి ఈ అక్రమాలు జరిగినట్లు తేలింది.

పోలీసుల ఎంట్రీ...

బ్యాంక్ ఉన్నతాధికారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. ఇప్పటికే నిందితుడి ఖాతాల నుంచి సుమారు రూ. 89 లక్షలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అయినా కాంట్రాక్టు ఉద్యోగి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**ప్రశ్నార్థకమైన భద్రత...**

కేవలం కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన అతను అధికారుల లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు ఎలా తెలిశాయి.? బ్యాంకు సిబ్బంది అజాగ్రత్త వల్లే ఈ మోసం జరిగిందా.? లేక లోపల ఎవరైనా అతనికి సహకరించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఖాతాదారుల సొమ్ముకు రక్షణగా ఉండాల్సిన బ్యాంకులోనే ఇలాంటి మోసాలు జరగడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. పరారీలో ఉన్న చక్రపాణి పట్టుబడితే మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**మా సొమ్ముకు రక్షణ ఏదీ.? శ్రీనివాస్, (స్థానిక ఖాతాదారుడు)**

"మేము ఎంతో కష్టపడి దాచుకున్న డబ్బు బ్యాంకులో భద్రంగా ఉంటుందని నమ్మాం. కానీ ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి ఏకంగా అధికారుల ఐడీలను వాడుకుని కోట్లు కాజేస్తుంటే, అసలు బ్యాంకులో నిఘా ఉందా లేదా అని భయం వేస్తోంది. మా అకౌంట్లు కూడా ఇలాగే ఖాళీ అవుతాయేమోనని ఆందోళనగా ఉంది.

**అధికారుల బాధ్యతారాహిత్యం... ప్రియాంక ( గృహిణి)**

కాంట్రాక్ట్ ఉద్యోగికి మెయిన్ కంప్యూటర్లు వాడే అధికారం, పాస్‌వర్డ్‌లు ఎలా ఇస్తారు? ఇది అధికారుల నిర్లక్ష్యం కాదా? ఒక అపరిచిత వ్యక్తి వచ్చి మన ఇంట్లో తాళాలు పట్టుకెళ్లినట్టు ఉంది ఈ వ్యవహారం. దీనిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

**సామాన్యుల ఇబ్బందులు.... రాము, (చిరు వ్యాపారి)**

మేము చిన్న లోన్ కావాలన్నా వంద కాగితాలు అడిగే బ్యాంక్ వారు, రూ. 2.65 కోట్లు దారి మళ్లుతుంటే ఏం చేస్తున్నారు? ఈ స్కామ్ వల్ల రేపు మా లాంటి సామాన్య ఖాతాదారుల లావాదేవీల మీద ప్రభావం పడుతుందేమోనని భయపడుతున్నాం.

# రక్తదానం ఆసుపత్రిలో చేయాలి.. రోడ్లపై కాదు: ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ అక్షరకలం**

: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రక్తదానం ఆసుపత్రిలో చేయాలి తప్ప రోడ్ల మీద కాదని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. గుడిపల్లి మండలం సింగరాజు పల్లిలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఆయన పాల్గొని, వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ఇద్దరూ హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ ఉంటేనే గ్రామంలోకి అనుమతించాలని స్థానికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు యువత పాల్గొన్నారు.

# రైతుల ముఖాల్లో ఆనందమే మా లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

ప్రతి గుంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. పీఏ పల్లి మండలంలో రూ. 90.96 కోట్ల వ్యయంతో చేపట్టిన ఏకేబిఆర్ (ఙాఖదీ=) లిఫ్ట్ ఇరిగేషన్ పనులను గురువారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించి, మెయిన్ డెలివరీ సిస్టర్న్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా పీఏ పల్లి, గుర్రంపోడు మండలాల్లోని 6,691 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఇప్పటికే 36 శాతం పనులు పూర్తయ్యాయని, నాణ్యతలో రాజీ పడకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు అందించి వారి ముఖాల్లో ఆనందం చూడటమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలే మా ప్రాధాన్యత: ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరకలం:దేవరకొండ**



ప్రజల అవసరాలే కేంద్ర బిందువుగా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' పట్టణ స్థాయి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాము పాలకులుగా కాక సేవకులుగా నిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు. మార్చి 6 నుండి 99 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ద్వారా ఊరువాడ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమన్నారు. మహాలక్ష్మి, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి వార్డుల వారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దేవరకొండను ఎస్సీ రిజర్వ్‌డ్ చేయాలి: బి.ఎస్.పి నేత జుట్టు సతీష్ డిమాండ్

**అక్షరకలం:దేవరకొండ,**

తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 119 నుండి 179కి పెరగనున్న నేపథ్యంలో, దేవరకొండ ఎమ్మెల్యే స్థానాన్ని ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ప్రకటించాలని బి.ఎస్.పి నల్గొండ ఈసీ మెంబర్ జుట్టు సతీష్ డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాన హక్కులు దక్కాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాలకు రాజకీయ అవకాశాలతో పాటు విద్య, భూ హక్కులు, సామాజిక భద్రత కల్పించినప్పుడే నిజమైన సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీలకు కూడా రక్షణ చట్టాలను బలోపేతం చేయాలని, పేదలకు శాశ్వత భూహక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. "చదువు, హక్కులు, ఆత్మగౌరవం... అణగారిన వర్గాలకు దక్కాల్సిన నిజమైన వారసత్వం" అని ఆయన పేర్కొన్నారు.



# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తరగతి గదుల నిర్మాణం

## దాత సహజానందరెడ్డి అభినందనీయుడు



**అక్షర కలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలో కీర్తిశేషులు గూడూరు భారతమ్మ జగన్మోహన్ రెడ్డిల జ్ఞాపకార్థం,గూడూరు ప్రాథమిక పాఠశాలలో మూడు తరగతి గదుల నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన గూడూరు సహజానంద రెడ్డి( శంకర్ రెడ్డి) అభినందనీయుడని గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అన్నారు. గురువారం గూడూరు ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించిన దాత సహజానందరెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ పాఠశాల నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల మీద ప్రేమతో స్వంత ఉరిబడిలో తరగతి గదులను నిర్మించిన దాత సహజానందరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, దంతూరి రాణి, కసగాని అరుణ, అంకర్ల శ్రీనివాస్, తలుపు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్ గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహ రెడ్డి, పరమేష్ గౌడ్, గూడూరు సంజీవరెడ్డి, శివ కోటి మాధవాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులు ప్రభుత్వ ఆరోగ్య భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

## ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఆలేరు మండలంలోని చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసాను కలిగించుటకు ఆలేరు గౌడ సంఘం




భవనంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు మరియు ల్యాబ్ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసారు. ప్రతి కార్మికుడి యొక్క పూర్తి వైద్య వివరాలు (మెడికల్ హిస్టరీ) హెల్త్ కార్డులో నమోదు చేయబడింది. చేనేత కార్మికుల ఆరోగ్య స్థితిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆలేర్ మునిసిపల్ చైర్మన్ బీజాన బాలమణి, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతు చేనేత కార్మికులు వృత్తిపరంగా అనేక శరీరక సమస్యలు వస్తాయని, వీరి కోసం ప్రభుత్వం మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హాండ్లూమ్ ఒ టెక్స్ టైల్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మునిసిపల్ కౌన్సిలర్లు మరియు పట్టణ చేనేత సంఘం సభ్యులు, ఆలేరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హైమవతి, మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సాగర్ జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు...

## మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి హామీ...

### హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక విలేకరులు...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ జర్నలిస్టులకు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి తీపి కబురు అందించారు.గురువారం హైదరాబాద్‌లో జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యూనియన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,కార్యదర్శి కలిమెల నాగయ్య చైర్మన్‌ను కలిసి నాగార్జునసాగర్ విలేకరుల సమస్యలను వివరించారు.సాగర్ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు హ్ మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.వినతిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాసరెడ్డి నాగార్జునసాగర్ విలేకరులకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది.రాబోయే ఎగ్జిక్యూటివ్ సమావేశాల నాటికి నూటికి నూరు శాతం అర్హులైన విలేకరులందరికీ కార్డులు అందేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు,అంతర్జాతీయ గుర్తింపు ఉన్న నాగార్జునసాగర్ వంటి ప్రాంతంలో మీడియాకు అక్రిడిటేషన్ లభించడం వల్ల స్థానిక జర్నలిస్టులకు వృత్తిపరమైన గుర్తింపు లభిస్తుంది పర్యాటక అభివృద్ధి వార్తలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు,ప్రభుత్వం మరియు మీడియా అకాడమీ తీసుకుంటున్న ఈ నిర్ణయం పట్ల నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక విలేకరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ స్తంభాల పరిశీలన

### అడ్డుగా ఉన్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అధికారుల ఆదేశాలు

అక్షరకలం, చండూరు



చండూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, గురువారం ఉదయం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్‌లతో పాటు విద్యుత్ శాఖ ఏఈ, లైన్ మెన్ కలిసి రహదారి పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా



విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న భవనాల యజమానులకు ఒక వారం లోపు తమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా స్పందించని పక్షంలో మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారుల ద్వారానే ఆ నిర్మాణాలను తొలగిస్తామని హెచ్చరించారు. ప్రజల భద్రత మరియు ప్రయాణ సౌలభ్యం దృష్ట్యా చేపడుతున్న ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట ...ప్రిన్సిపల్ ఐలయ్య

### నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కాలేజీలో అందుబాటులోకి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ కోర్సులు ...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఐలయ్య అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సదుపాయాలతో విద్యా బోధన ఉంటుందని, పాలిటెక్నిక్ కోర్సులతో విద్యార్థులకు విస్తృత కెరీర్ అవకాశాలు ఉంటాయని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న కోర్సులు సివిల్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ తో పాటుగా ఈ విద్యా సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ కాలేజీ కోర్సులకు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న లేదా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చుని, ఈ దరఖాస్తు చివరి తేదీ ఏప్రిల్ 20, దరఖాస్తు రుసుము ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 250 రూపాయలు ఇతరులకు 500 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, ఏప్రిల్ 21 న 100 రూపాయలు అదనపు రుసుముతో, ఏప్రిల్ 22వ తారీఖున 300 రూపాయలు అదనపు రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష మే 13 న ఉంటుందని, పరీక్షా విధానం పదవ తరగతి సిలబస్ ఆధారంగా ఉంటుందని అన్నారు. పాలిటెక్నిక్ కోర్స్ చదివిన విద్యార్థులకు రైల్వే, ఎయిర్ ఫోర్స్, సింగరేణి, బీడీఎల్, ఈసీఐఎల్, ఆర్టీసీ, వంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని , నాగార్జునసాగర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రశాంత వాతావరణంలో అనుభవం కలిగిన బోధనా సిబ్బంది తో ల్యాబ్స్ మరియు ప్రాక్టికల్ ట్రైనింగ్ తో పాటు బాలురకు హాస్టల్ సౌకర్యం కలదని, స్వచ్ఛమైన తాగునీరు విశాలమైన క్యాంపస్ క్రీడామైదానం అందుబాటులో ఉన్నాయని కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ ఐలయ్య కోరారు.

# పార్కును పరిశీలించిన జిల్లా కలెక్టర్

అక్షరకలం కోదాడ

మున్సిపాలిటీ పరిధిలోని ఉత్తమ పద్మావతి నగర్ లో ఉన్న పార్కును జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం పరిశీలించారు. ఇటీవల సోషల్ మీడియాలో పార్కు గురించి వచ్చిన వీడియోలకు స్పందించి పరిశీలించినట్లు పలువురు తెలుపుతున్నారు. పార్కులో మౌలిక సదుపాయాలు పార్కు అభివృద్ధికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ చలిగంటి రాజయ్య, కౌన్సిలర్ గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య- ....ఎం.ఈ.ఓ.తరిరాము

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హిల్ కాలనీలో బడిబాట కార్యక్రమం ...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని పీఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెదవుర మండల విద్యాధికారి తరి రాము ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ను 16వ తారీకు గురువారం రోజున బడిబాట కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గడపగడపకు తిరిగి బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి తరి రాము మాట్లాడుతూ హిల్ కాలనీలోని పీఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన డిజిటల్ క్లాస్ రూమ్ మరియు అదనపు తరగతి గదులు త్వరలోనే ప్రారంభం అవుతాయని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మరియు టై ,బెల్ట్, షూ, ఐడి కార్డ్స్ రెండు జతల యూనిఫామ్ లు, యోగా డ్రెస్ విద్యార్థులకు అవసరమైన పెన్సిల్స్, ఎరేజర్స్ వంటి వాటిని ఉచితంగా అందిస్తామని, అంతేకాకుండా మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం తో పాటు రాగిజావను కూడా అందించే కార్యక్రమం త్వరలో ప్రభుత్వ సూచనల మేరకు బ్రేక్ ఫాస్ట్ ను కూడా అందించే కార్యక్రమం ప్రణాళికా దశలో ఉన్నదని ప్రభుత్వం వారు ఆమోదిస్తే బ్రేక్ ఫాస్ట్ ను పాఠశాలలో ఏర్పాటు చేసే విధంగా వచ్చే విద్యా సంవత్సరంలో అమలు జరిగే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు రాగిజావ వారానికి మూడు గుడ్లు ప్రస్తుతం అందించడం జరుగుతుందని, పాఠశాలలో నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు డిజిటల్ కంప్యూటర్ క్లాసులు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయని, క్రీడలపై మక్కువ ఉన్న విద్యార్థులకు ఫుట్బాల్, క్రికెట్, యోగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రత్యేకంగా ఒక యోగ టీచర్ ని కూడా ఈ సంవత్సరం నుంచి నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు యోగ మ్యాచ్, యోగా డ్రెస్ లు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని బాల, బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్స్ వసతి కల్పించబడ్డాయని, విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని మండల విద్యాధికారి తరి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేషు , ప్రధానోపాధ్యాయులు రామరాజు, వెంకటరమణ, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న, నరసింహారావు, ప్రసాద్ రావు, రేణుక, సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తప్పనిసరి.

### స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా జర్నలిస్టుల సమస్యల ప్రస్తావనపై సానుకూలంగా స్పందించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

అక్షర కలం నాగర్ కర్నూల్ :-

నూతనంగా అక్రిడేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తప్పనిసరిగా అక్రిడేషన్ అందేలా చర్యలు చేపడతామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాదులో జరిగిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి విజయ్ కుమార్, సురేష్ కుమార్ హాజరై నాగర్‌కర్నూల్ జిల్లాకు సంబంధించిన రెండు ప్రధాన సమస్యలను రాష్ట్ర నాయకత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి




వినతిపత్రాలు అందజేయడంతో పాటు సభా వేదికపై నుంచే సమస్యలను వివరించారు. మొదటి సమస్యగా కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అక్రిడిటేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో రంగారెడ్డి జిల్లా చూపిస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన నాయకులు ఇది టెక్నికల్ సమస్య అని, రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నల్లమల్ల ప్రాంతంలోని మన్ననూరు, బ్రహ్మగిరి కేంద్రాల్లో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికి సంబంధించి కమిషనర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ వేదికపై నుంచి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మీడియా మిత్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా అధ్యక్షుడు పి. విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఆర్. సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రజా పాలన సభలో విషాదం

### కలెక్టర్ ముందే పురుగుల మందు తాగిన మహిళ

### ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్తాపం

### కలెక్టర్ సమక్షంలోనే ఆత్మహత్యాయత్నం చేసిన సునీత

### సిపిఎం నేతల పరామర్శ

### సునీతకు న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ

అక్షరకలం కోదాడ

మునగాల మండల కేంద్రంలో గురువారం జరిగిన ప్రజా పాలన సభ జరుగుతున్న సమయంలో తాడువాయి గ్రామానికి చెందిన కోట సునీత ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇవ్వలేదని మనస్థాపన చెందిన ఆమె జిల్లా కలెక్టర్ సమక్షంలోనే ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడింది. ఆమెను కోదాడ ఆసుపత్రికి తరలించగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కోట



సునీతను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ, జడ్పిటిసి ములకలపల్లి రాములు అనంతరం కలెక్టర్ తో మాట్లాడటంతో ఆమెకి న్యాయం చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆమెను పరామర్శించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్ట గడపల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు అరె. రామకృష్ణారెడ్డి, కోట సునీత బంధువులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి

---జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



అక్షరకలం కోదాడ

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించేందుకే జిల్లా యంత్రాంగం కృషి చేస్తుంది అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన మండల సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకి అందించేందుకు.. జిల్లా యంత్రంగం కృషి చేస్తుందన్నారు. వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏ ఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు చైతన్యం

-- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్సై శివకుమార్



అక్షరకలం, చండూరు

చండూరు పట్టణంలో ఆటో డ్రైవర్ల క్షేమమే లక్ష్యంగా ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను కలిగి ఉండాలని, వాహన కండిషన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటోలు ఇవ్వకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను నిశితంగా పాటించాలని స్పష్టం చేశారు. కేవలం ఆటో నడిపేటప్పుడే కాకుండా, సొంత పనులపై బైక్‌లపై వెళ్లేటప్పుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై శివకుమార్ డ్రైవర్లను కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 17 న భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలి

టీజీఈ జేఏసీ చైర్మన్ ఎం. ఉపేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ( టీజీఈ జేఏసీ) రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం తలపెట్టనున్న మండల, డివిజన్, జిల్లా స్థాయిలోని ఉద్యోగులు కార్యాలయము నందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మరియు సెక్రటరీ జనరల్ భగత్ సారథ్యంలో జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాలతో ( టీజీఈ జేఏసీ) సన్నాహక సమావేశమును స్థానిక జిల్లా ఐడిఓసి నందు ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 నుండి ఉద్యోగులకు రావాల్సిన రెండవ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల 13 వేల కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ ను వెంటనే అమలు చేయాలని, కొత్త పెన్షన్ విధానమును (సీపీ ఎస్) రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానమును (ఓపీఎస్) ను యధావిధిగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు భగత్, పి ఆర్ టి యు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, యూటీఎఫ్ కార్యదర్శి యాదయ్య, భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, ట్రస్మా అధ్యక్షులు కృష్ణ, టీఎన్జీవో నాయకులు శ్రీకాంత్, శశికాంత్, డి. టి.ఎఫ్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి , శైలజ, శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లింగయ్య, దుర్గాప్రసాద్, యుఐఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి సభ్యులు పాల్గొన్నారు.



# సప్లిమెంటరీలో అందరూ పాస్ కావాలి

తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పరీక్షా ఫీజు చెల్లించేలా చూడాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నేటి నుంచే ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులు

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

అడ్మిషన్లు పెంచేలా ప్రిన్సిపల్స్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశం







ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని, మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని, అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, అందులో భాగంగానే వచ్చేవిద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మొత్తంలో ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఫలితాలు తక్కువగా వచ్చిన కళాశాలల్లో ప్రత్యేకించి ఫెయిల్ అయిన విద్యార్థులపై విశ్లేషణ నిర్వహించి ఈనెల 17 నుండే రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టులు తప్పిపోయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు తక్షణమే ఫీజు చెల్లించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, ఈ విషయమై ఈ నెల 17న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పదవ తరగతి తో ఏ విద్యార్థి ఆగిపోకుండా ఇంటర్లో ప్రవేశం పొందేలా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఫెయిల్ అయినచోట అందుకు గల కారణాలను విశ్లేషించాలని, వారు తిరిగి సప్లమెంటరీ ద్వారా పాస్ అయ్యేందుకు అవసరమైన మెటీరియల్ అందించాలని, పరీక్షల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇందుకు షెడ్యూల్ ను రూపొందించాలని, ఏ సబ్జెక్టులో ఎక్కువమంది ఫెయిలయ్యారో గుర్తించి సబ్జెక్టుల వారిగా సంబంధిత లెక్చరర్స్ తో తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్ తో పాటు, లెక్చరర్ లందరూ ఇంటర్మీడియట్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అన్ని కళాశాలల్లో రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, తరగతుల వారిగా , సబ్జెక్టు వారి గా విశ్లేషణ చేయాలని , తప్పనిసరిగా పాస్ అవుతామనే భరోసాను విద్యార్థులలో కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ ను ఆక్టివేట్ చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, పదవ తరగతి చదివిన విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి కళాశాల వారిగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఆయా కళాశాలల్లో చేపట్టిన పనులు, వాటి నిర్వహణ, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ తదితర పనులపై ఆయన కళాశాల వారీగా సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన చోట యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, తాగునీరు ,శానిటేషన్, ఫర్నిచర్ తదితర పనులన్నీ 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేందుకు ముందే కిచెన్ చూసుకోవాలని ఆదేశించారు. కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను,438 మార్కులు సాధించిన తుబా ఫర్హీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం..టీజీఈజేఏసీ హెచ్చరిక

అక్షరకలం నల్గొండ



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నేడు జిల్లా కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు టీజీఈజేఏసీ (తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ) ప్రకటించింది. గురువారం నల్లగొండలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన




విలేకరుల సమావేశంలో టీజీఈజేఏసీ సెక్రటరీ సుంకరి బిక్షం గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మారం అంజిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని 206 సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పడ్డాయని, ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

-ప్రధాన డిమాండ్లు ఇవే...

30 నెలలుగా పెండింగ్‌లో ఉన్న 2వ పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి, 51శాతం ఫిట్మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు అమలు చేయాలి. రాష్ట్రంలో సుమారు 13,000 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా విడుదల చేయాలి. రిటైర్ అయిన ఉద్యోగులు తమ బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందులతో మరణించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త హెల్త్ స్కీమ్ విధానాలను రూపొందించి, మే 1 నుండి ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందేలా చూడాలి. కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ముఖ్యంగా 1 సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి తక్షణమే ఓ పి ఎస్ వర్తింపజేయాలి. ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు మరో 64 పెండింగ్ అంశాలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి, యాకుబ్ నాయక్, కాలం నారాయణరెడ్డి, నర్రా శేఖర్ రెడ్డి, నిమ్మనగోటి జనార్ధన్, మేకల జాన్ రెడ్డి, యడ్ల సైదులు, తరాల పరమేష్, ఎస్. ఆంజనేయులు, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, సిహెచ్. లింగయ్య, కే. మనోజ్ ప్రదీప్, వంగూరు విజయ కృష్ణ, బి. సైదులు నాయక్, బి. రవి నాయక్, డి ఐ. రాజు, రణదీవే, వి. భాస్కర్, సత్యనారాయణ, మహమ్మద్ హనీఫ్, మురలయ్య, కె. సైదులు, పి. సైదులు, రవీందర్, భాను ప్రకాష్, యన్. సైదులు, మధు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో తేడాలు వస్తే బాధ్యులపై చర్యలు

కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్





అక్షరకలం కోదాడ

ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల నాణ్యతలో తేడా వస్తే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను హెచ్చరించారు. గురువారం కోదాడ ఏరియా అసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరిడెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు: ఇన్స్పెక్టర్ కరుణాకర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# వేసవిలో నీటి కష్టాలు...?

### ఎన్ని సార్లు ఫోన్ చేసిన పట్టించుకోని సివిల్ డీజీఎం.

### సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలపై సవితి తల్లి ప్రేమ.

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ.

అక్షర కలం/పినపాక.



మణుగూరు లో తీవ్ర ఎండల కారణంగా సింగరేణి కాలరీస్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరోపించారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభావిత ప్రాంతాలకు సరైన మంచినీటి సరఫరా చేయడంలో సింగరేణి అధికారులు,సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు.ప్రస్తుతం ఎండలు మండిపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైన కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు ఏ రోజు ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు.ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.సింగరేణి డైరెక్టర్ గౌతమ్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో అధికారులకు అందుబాటులో ఉండాల్సి ఉన్నా,మణుగూరులో ఆ ఆదేశాలు అమలులో లేవని ఆమె పేర్కొన్నారు.ప్రైవేట్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయడం లేదని సివిల్ డీజీఎం పై తగు చర్యలు తీసుకోవాలి,ప్రజా సమస్యలపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ పరిస్థితిపై త్వరలోనే సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్,చైర్మన్, డైరెక్టర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ తెలిపారు.ప్రజలకు తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ఆధ్వర్యంలో దక్షత సొసైటీ (డిస్టిక్ డే అడిక్షన్ సెంటర్) సిబ్బందికి టీషర్ట్స్, క్యాప్స్, బ్రోచర్స్ అందజేత.

అక్షర కలం / భద్రాచలం




భద్రాచలంలో ఏడాది క్రితం దక్షత సొసైటీ వారి వ్యసన వీముక్తి కేంద్రం (డిస్ట్రిక్ట్ డే-అడిక్షన్ సెంటర్)ను సరిగ్గా ఈ రోజే ప్రారంభించి నూట ఎనభై మంది పేషెంట్లు ఉండగా, నూట డెభై ఆరు మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారు, వారికి మెరుగైన వైద్యం అందింది, మంచి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భామల్లో అవగాహన శిబిరంలో పాల్గొనేందుకు స్టాప్, సిబ్బందికి టీ షర్టులు, క్యాప్‌లు తెరిచి ఏడాది పూర్తయింది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకుని, తెలియని వారికి సరైన సమాచారం అందించి మాతో చేరి తగిన వైద్యం చేయించుకోవాలని కోరుతున్నాము. సెల్ :7569930209

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

అక్షర కలం / భద్రాచలం

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరై గ్రామసభలలో ప్రజలు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపించాలని నాలుగో అవార్డు పాలకవర్గ సభ్యులు బండారు శరత్ బాబు కోరారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయఆవరణలోనిర్వహించినమేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ లో ఆయనపాల్గొనిపలుసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో ఇరవై ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు నాసిరకంగా మారి ప్రమాదకరంగా తయారయ్యాయని వెంటనే



యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగించి వాటి స్థానాన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో శివారుకాలనీలలోమిషన్ భగీరథ పైపులైన్లు పగిలిపోయి మురుగునీరు చేరుతూ ప్రజలకు అనారోగ్యసమస్యలుతలెత్తుతున్నాయని మిషన్ భగీరథ అధికారులు కాలనీలలో పర్యటించి సమస్యను గుర్తించిపరిష్కరించాలనికోరారు.గ్రామ సభలపైప్రజలుఎంత ో విశ్వాసంతో విజ్ఞప్తులనుతీసుకొనివస్తుంటాం ని అన్నిశాఖలఅధికారులు హాజరై ప్రజా సమస్యలపైవినతులనుస్వీకరించాలని శరత్ బాబుసూచించారు.భద్రాచలంనాలుగు రాష్ట్రాలకు సరిహద్దు కేంద్రంగా ఉన్న నేపథ్యంలో ఒక తెలంగాణ నుంచేకాకుండాముంపుమండలాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒడిస్సా నుండి కూడా రోజు వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేక అందరికీ నాణ్యమైన వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా వైద్యాధికారుల దృష్టి సారించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్తాయిలో సిబ్బందిని నియమించాలని శరత్ బాబు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ సభలకు వైద్య అధికారులు సైతం పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు పూర్తి.

## పినపాక మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

అక్షర కలం/ పినపాక.



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పినపాక మండల స్థాయి సమావేశం స్థానిక జీ వి ఆర్ గార్డెన్స్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించ డమే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళిక అమలు జరుగుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు 20 స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే పాయం సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తాతారావు,ఎంఆర్వో శ్రీనివాస రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.వెంకటేశ్వర రావు,అగ్రికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు,మండల ఏఈఈ, ఆర్‌డబ్ల్యు ఎస్ ప్రవీణ్ కుమార్,ఏఈ పీఆర్ వంశీ, సీడీపీవో జయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు టీ భద్రమ్మ, సుష్మ, ఎం. సత్యవతి,ఎలక్ట్రిసిటీ ఏఈ వేణుగోపాల్,మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మండల వెటర్నరీ డాక్టర్ ఉజ్వల,పిహెచ్సీ డాక్టర్ అనిల్, ఆర్ డ బీ డి సతీష్, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏపిఎం ఐకెపి విజయ, ఫిషరీ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్,హౌసింగ్ ఏఈ వెంకటేష్, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం,ముఖ్య నాయకులు,సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై 'అరైవ్--అలైవ్', .. డి ఎస్ పి.సతీష్ కుమార్,



అక్షర కలం / బూర్గంపహాడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అధికారులు నేడు రోడ్డు ప్రమాదాల నివారణకై 'అరైవ్--అలైవ్' కార్యక్రమం నిర్వహించి ప్రజలకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాల్వంచ సర్కిల్ డిఎస్పి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ పదమూడో వ తారీఖు నుండి పద్దెనిమిదో తారీకు వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని,రోడ్డు ప్రమాదాలనివారణ,హెల్మెట్,సీట్‌బెల్ట్ వాడకంపై అవగాహన,సురక్షిత ప్రయాణంపై పోలీస్,రవాణా శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడుతున్నాము అని అన్నారు. ఇంట్లో నుండి వచ్చే ప్రతి ద్విచక్ర వాహన దారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించి బయటికి రావాలని, వాహన పత్రాలు ఫోర్స్ లో ఉండాలని కోరారు. అనంతరం భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటపుల్లయ్య మాట్లాడుతూ వాహనదారులు ఇంట్లో నుండి బయటకు ఎలా క్షేమంగా వెళుతున్నారో అదే "అరైవ్" అని, అదే వాహనదారులు అదేవిధంగా క్షేమంగా ఇంటికి తిరిగి రావడం "అలైవ్" అని అన్నారు, రోడ్డు భద్రత నియమాలను క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆయన వివరించారు.అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎంత నిధులు వస్తున్నాయి అవి ప్రజలకు ఏ విధంగా,ఏ శాఖ పరంగా ఎంత అందుతున్నాయి అని, స్వయంగా తెలిపే ప్రణాళిక ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో "అరైవ్--అలైవ్"ఒక భాగమైనప్పటికీ ఇదే ప్రధానమైనదని రోడ్డు భద్రత నియమాలు వాహదారులు తప్పనిసరిగా పాటించాలని, పాదాచారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్ల ఇరువైపుల నడవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిపలువురుఅధికారులు,పలువురు ప్రజాప్రతినిధులు,పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందా.నాగరాజు,మండలం ప్రజా ప్రతినిధులు,పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం.వెంకట పుల్లయ్య, ఎంపీడీవో జమలారెడ్డి,తహసిల్దార్ ప్రసాద్,పంచాయతీరాజ్ ఏఈ చక్రధర చారి,మిషన్ భగీరథ ఏఈ కిషోర్,అగ్రికల్చర్ ఏవో శంకర్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి,హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్,ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణారెడ్డి,ఎంఈఓ ఎదు సింహరాజు,ఐకెపి/ఏపిఎం హిమవంతిని,ఏపీవో విజయలక్ష్మి, పిహెచ్సి ఎంపీ బంజర్ డాక్టర్,, నాగరాజు,బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ముఖ్య వెంకటేశ్వరరావు,స్థానిక ఎస్సై మేడ ప్రసాద్,ఆర్ అండ్బి ఏఈ వంశీ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ భజన సతీష్ కుమార్ తో పాటు పలువురు నాయకులు, పలు శాఖల అధికారులు, వారి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## త్రివేణి లో హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన సదస్సు - పాల్గొన్న డీఎంహెచ్ఓ






అక్షర కలం/ ఖమ్మం నగరం :

త్రివేణి పాఠశాల లో హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ 15 సంవత్సరాల బాలికలందరూ కూడా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకొని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ 14 15 సంవత్సరాల వయసులో బాలికలకు రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది ఆ సమయం లో ఈ వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఈ సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చుని, ఈ వ్యాక్సిన్ మూడు డోసులు గా తీసుకోవాలని వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మన ఖమ్మం జిల్లాలో ఎక్కువ మంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని మన జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితంగా అందజేస్తారని, ప్రతి ఒక్క బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బాలికల యొక్క సంరక్షణకై ఈ వ్యాక్సిన్ ని పూర్తి ఉచితంగా అందజేస్తున్నదని,తమ పాఠశాలలో ఇప్పటికే సుమారు 50 మంది బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకున్నారని ఈ సందర్భంగా డిఎంహెచ్వో రామారావు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వారిని అభినందించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం డీఎంహెచ్ ఓ రామారావు ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

# నకిలీ పత్తి విత్తనాల నిందుతుల అరెస్ట్

## 150 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

## పోలీసుల అదుపులో ఇద్దరు కొనుగోలుదారులు, ఒక ఆటో డ్రైవర్

## పరారీలో సూత్రధారి

## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16:



జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని, ఇద్దరు కొనుగోలుదారులను, ఒక ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ తెలిపారు. గురువారం తాండూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి బోర్డ్ ఎన్హెచ్ 363 సమీపంలో ఆటోలో బెల్లంపల్లి నుండి తాండూరు కు నకిలీ పత్తి విత్తనాలు డంప్ చేస్తున్నారనే సమాచారంతో తాండూరు ఎస్ఐ కే ప్రసాద్, తాండూరు మండల అగ్రికల్చర్ అధికారి కొండలే సుష్మ లు తమ సిబ్బందితో కలిసి, బోయపల్లి బోర్డ్ వద్ద తనిఖీ చేయగా, ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగా గుర్తించి,150 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం తోపాటు కొనుగోలు దారులైన తాండూరు మండలం బోయపల్లి బోర్డుకు చెందిన వూస సుబ్బారావు, తాండూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒగరి సమ్మయ్య, ఆటోడ్రైవర్ తాండూరు కు చెందిన మగ్దూం ఖాన్ లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇద్దరూ కొనుగోలుదారులు నకిలీ పత్తి విత్తనాలను కర్నూలు నుండి గుంటుపల్లి శ్రీనివాస్ వద్ద కొనుగోలు చేసుకొని, వచ్చినట్లు వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై సైతం ప్రభావం చూపే అవకాశం కలదని తెలిపారు. గ్లైఫోసిట్ నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలు వాడాలని, లైసెన్స్ పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే మందులను తీసుకొని, రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి, నకిలీ విత్తనాలు బారిన పడి, మోసపోకుండా ఉండాలనీ, ఈ విషయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్టుగా, అమ్ముతున్నట్లుగా సమాచారం తెలిస్తే వెంటనే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని, వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సిఐ దేవయ్య, తాండూర్ మండల అగ్రికల్చర్ అధికారి కొండలే సుష్మ, తాండూరు ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం

## హక్కుల గురించి అడిగేవారు బాధ్యతలు కూడా తెలుసుకోవాలి.---

### - జిల్లా ఎస్పీ రోహిత్.



అక్షర కలం / ఇల్లెందు.

ప్రజలు తమ హక్కుల గురించి మాట్లాడే వారు బాధ్యతలు కూడా తెలుసుకోవాలని తద్వారా సమాజాభివృద్ధి జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ అన్నారు. గురువారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లోజరిగిన “అరైవ్, అలైవ్ “ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో పౌరులు తమ హక్కుల గురించి మాట్లాడుతూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తారని బాధ్యతల గురించి కూడా తెలుసుకుని ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ అన్నారు. ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నేపథ్యంలో ఇల్లందు డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం తొ తమ తమ ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని నిబంధనలను పాటిస్తూ ప్రయాణాలు చేయాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల సంవత్సరానికి లక్ష 50 వేల పైచిలుకు ప్రజలు మరణిస్తున్నారని సగటున రోజుకు 500 మంది దేశంలో ప్రమాద బారిన పొడి మరణిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు నిర్లక్ష్యంగా అప్రమత్తంగా ఉండకుండా ప్రయాణం చేయడంతో యాక్సిడెంట్లు సర్వసాధారణమైనవని ఎస్పీ ఆవేదన చెందారు. రహదారులు బాగుంటేనే వాహనదారులు సురక్షితంగా చేరుకోగులుతారని ఈ విషయంలో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ అధికారులు కూడా రహదారుల విషయంలో దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు తమ వంతుగా కృషి చేయాలని ఆయన సూచించారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు పౌరులు తగు జాగ్రత్తలు పాటించడమే కాక సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రజలకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పిస్తూ గ్రామ సభలు నిర్వహించాలన్నారు. వాహనాలపై వెళ్లే పౌరుడు రహదారులు దాటే పాదాచాలు నాకు జాగ్రత్తలు తీసుకొవాళ్లన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారే కాకుండా వెనుక కూర్చునే వారు సైతం హెల్మెట్లు ధరించాలన్నారు. కారులో ప్రయాణం చేసేవారు సేఫ్టీ బెల్టును ధరించాలని ఆయన కోరారు. తమ వాహనాలు నడిపేవారు సంబంధించిన పత్రాలు కలిగి ఉండటం వాహనం సరిగా ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు పిల్లలు కూడా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకోవాలని కోరారు రోడ్డు ప్రమాదాల్లో ఒక కుటుంబ పెద్దలు కోల్పోవడం చాలా బాధాకరమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గాను గ్రామాలు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రత కమిటీలు వేసుకొని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యమైన కూడలలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జిబ్రా క్రాసింగ్లు స్పీడ్ బ్రేకర్లు వార్నింగ్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యక్ష కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు చిన్నారులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సవాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, పట్టణ సీఐ తాటిపాముల సురేష్, సింగరేణి జిఎం వీసం కృష్ణ, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పెండెల రాజు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఎమ్మార్వో సూర్య ప్రకాశరావు, ఎక్సైజ్ సూపరింటెంట్ చరణ్ సింగ్, ఎంపీడీవో కే.ధన్ సింగ్, ఎంపీపీ స్పెషల్ ఆఫీసర్ వెటర్ని డాక్టర్ ఎడి. విజయ మేడం, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ఎస్. గణేష్, హౌసింగ్ ఏఈ ఏ స్వాతి, కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, అజ్మీర వంశీ, గోపగాని రాజు, మెరుగు కార్తీక్, హరి హర క్షేత్రం ఆలయ చైర్మన్ గందే సదానందం, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, బాలాజీ నగర్ సర్పంచ్ పాయసం స్వాతి, ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత, సుభాష్ నగర్ సర్పంచ్ వల్లాల మంగమ్మ, మిట్టపల్లి సర్పంచ్ నాగార్జున్, లచ్చగూడెం సర్పంచ్ లక్ష్మణ్, 24 వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా



పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ



సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీరో యాక్సిడెంట్ జోన్‌గా. మెదక్ జిల్లా తయారు కావాలి కలెక్టర్..

- కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం డ్రైవర్లకు కలెక్టర్ సూచన...
- వాహన డ్రైవర్లకు ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్...
- అతివేగం, డ్రింక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం ప్రమాదాలకు సాంకేతాలు

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

- వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలి.....
- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ, సిగ్నేచర్ క్యాంపై నిర్వహణ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు....
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 16(అక్షర కలం):-

జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో రోడ్డు ప్రమాదాల నివారణపై ద్విచక్ర వాహనదారులు, కారు డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం పై పోలీస్-రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోనే హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ద్వారా ప్రాణదానం చేయవచ్చు అనే నినాదంతో సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జీరో యాక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలని అన్నారు. పోలీస్ రవాణా శాఖ సమన్వయంతో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు హెల్మెట్ సీట్





బెల్ట్ పెట్టుకోవడం వల్ల జరిగే ప్రాణం నష్టాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా వివరించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని అన్నారు. మానవ తప్పిదాలవలనే ప్రమాదాలు అధిక సంఖ్యలో మన జిల్లాలో జరుగుతున్నాయనివిలువైన నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూ నివేదికల ప్రకారం, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల తరచుగా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రోడ్డు భద్రతా చర్యలను కఠినతరం చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడమే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యం గా ముందుకు పోతున్నామన్నారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణ ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అంటే రోడ్డు ప్రమాదాలపై మనకు కనువిప్పు కలగాలన్నారు. హెల్మెట్ సీడ్ బెల్ట్ మన ప్రాణాలకు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు. చిన్న నిర్లక్ష్యం వలనే ప్రమాదాలు అధికంగా జరుగుతాయన్నారు నేటి సమాజంలో యువత ఎక్కువగా ప్రమాదాలు బారిన పడుతున్నారని కుటుంబంలో కొడుకు ప్రమాదంలో చనిపోయినట్లయితే ఆ తల్లికి గర్భశోకం వెలకట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వాహనదారుడు కూడా నిబంధనలు తప్పనిసరి అన్నారు. ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యం అని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణపై కవితల రూపంలో సభలో వినిపించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రోడ్లపై బాధ్యతగా మెలగాలని రోడ్ల ప్రమాదాల పట్ల చైతన్యం పెంపొందించే విధంగా పోలీస్- రవాణా శాఖ సమన్వయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రమాదాల నివారణ లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు బయటకు వెళ్లిన తర్వాత సురక్షితంగా ఇంటికి చేరుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. సురక్షిత ప్రయాణానికి కంటి చూపు ప్రధానం అని పోలీస్, రవాణా శాఖ సమన్వయంతో ఈ అరైవ్ - అలైవ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతంగా కొనసాగుతూ, మంచిగా నిర్వహిస్తున్నారనిఅభినందించారు .వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యలను గుర్తించి, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని, ఈ కార్యక్రమంలో,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్,జిల్లా ట్రాన్స్ పోర్ట్ ాారి వెంకట స్వామి, డి ఎస్పీ ప్రసన్న కుమార్,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,వైస్ ఛైర్మన్ దొంతి నరేష్ గౌడ్,అధికారులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16:

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యక్రమానికి జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల తహశీల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మహేష్ ప్రసాద్ తివారి, సిఐ బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందే విధంగా అందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం వడ్లకు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దాదాపు 3 వేల 500 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు పూర్తయ్యాయని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్లు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు గుత్తేదారుల ద్వారా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో అర్హులందరికీ నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులకు పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లాలో దాదాపు 9 వేల దరఖాస్తులు అందాయని, ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులకు పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు పట్టణంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి కాబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 3 శాతం మంది విద్యార్థులు చేరారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచి నిర్దిష్టమైన మెనూ అమలు చేయడం ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు లో అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేయడం జరుగుతుందని, మున్సిపల్ వార్డులలో సౌర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని, మండల కేంద్రం నుండి ప్రతి గ్రామానికి రహదారులను అనుసంధానించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత విస్తరించడం జరుగుతుందని తెలిపారు. డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ ఇతర నిధుల ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని, బిల్లులు పెండింగ్ ఉన్నట్లయితే వివరాలు సమర్పిస్తే చెల్లించే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలకు, మున్సిపాలిటీలకు మంజూరు చేయబడిన నిధులను ప్రణాళిక ప్రకారంగా ఖర్చు చేయాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్, మందమర్రిలో పెట్రోల్ బంక్ నిర్వహణకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూరు పట్టణంలో అనువైన ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించినట్లయితే మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ వ్యాపార రంగాలలో మహిళలు అభివృద్ధి చెందేందుకు అవసరమైన శిక్షణ అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి మరింత రుణం పొందవచ్చని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అరైవ్ – అలైవ్ కార్యక్రమానికి సిఐ బన్సీలాల్ తో కలిసి హాజరై, రహదారి భద్రత నిబంధనలపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ లో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, రహదారి భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. అంతకుముందు చెన్నూరు పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని గెర్రె కాలనీ, మార్కెట్ యార్డు ప్రాంతాలలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్ఆర్‌సి).



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 16:**

సిద్దిపేట జిల్లా విస్తృత సమావేశానికి హాజరు కావాల్సిందిగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్యను జిల్లా నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణంలో రాష్ట్రపతిని లాంఛనంగా కలిశారు. పటిష్టమైన చట్టపరమైన విధానాలు, నియమ నిబంధనల వ్యవస్థతో ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను సిద్దిపేట జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగం నిర్దేశించిన చట్టాలను అనుసరించి, ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమాల ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా ప్రజలు పరిష్కరించుకోగలరని అన్నారు. కలం, కాగితంతో ఏదైనా సాధ్యమేనని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేని సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కమిటీ నాయకత్వంలో ఏర్పడిన అక్షరజ్యోతి మీడియాను ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పౌరుడు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవిగౌడ్, ఇంచార్జి బాగయ్యగారి కార్తీక్ రెడ్డి, జిల్లా నాయకులు నెమలి సుభాష్, ప్రభురాజ్, శంకర్, చందు, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఇటిక్యాల స్వరూప, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వాసం వెంకటేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,16)**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'అరీవ్ అలీవ్' అవగాహన కార్యక్రమంలో భాగంగా మరికల్ పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో ఆటో, టాక్సీ మరియు ఇతర వాహనాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యులు డ్రైవర్ల కంటి చూపు స్థితిని పరీక్షించి, చూపులో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశంపై సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన వారికి కంటి సంరక్షణపై సూచనలు, చికిత్సలపై మార్గదర్శకాలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోవడం రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు. డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా





ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ... డ్రైవర్లు డిఫెన్స్ డ్రైవింగ్ పద్ధతులను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండటం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, వేగ పరిమితులను గౌరవించడం అత్యంత అవసరమని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలని, మత్తు పదార్థాల సేవనంతో వాహనం నడపకూడదని హెచ్చరించారు. అలాగే డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సురక్షితమైన డ్రైవింగ్ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై2 మహేశ్వరి, వైద్యుడు డా. సునీల్, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16:**

వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వేదవ్యాస్, టి–హబ్ ప్రతినిధి డాక్టర్ శిల్ప లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్–బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు.





# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు అవగాహన.

## హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.

## ఎర్రవల్లి మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్.

**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 16(అక్షర కలం)**

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ



స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ ను నివారించవచ్చని 14 ఏళ్ల అమ్మాయిల అందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి తర్వాత విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. సర్పంచులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తుంటే అక్కడి పని తీరు మెరుగుపడుతుందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే ఇవ్వడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు వేస్తే లాభసాటిగా ఉంటుందని, యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతు బీమా తో పాటు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అర్రైవ్, అలైవ్ వారోత్సవాల్లో రహదారి భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాహనదారులు కూడా నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు ఎర్రవల్లి మండల వివిధ శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎర్రవల్లి మండల ప్రత్యేక అధికారి సుషిత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ అనిత, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి.....

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం -- మండల సభల ప్రధాన ఉద్దేశం.....

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 16(అక్షర కలం):-**





ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు.



కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసాచారి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహీనుద్దీన్, ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఎంపీడీవో, రఫీక్ ఉన్నిసా బేగం, సర్పంచ్ దేవన్న గారి శేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,




ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు

గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు చివరి కుటుంబానికి చేరే విధంగా చూస్తాం .. ఎంపీడీఓ మహమ్మద్ అలీ







**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 16:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నంగునూరు మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించబడింది.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు.రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి పథకాలతో పాటు కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎంపీడీవో మహమ్మద్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని,శుభ్రత, ఆరోగ్యం, రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని సర్పంచులకు సూచించారు. రబీ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు పెంచుతామని తెలిపారు. ఉపాధి హామీ పనులు, పాఠశాలలు, అంగన్వాడి భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలను పాటించండి - ప్రాణాలను కాపాడుకోండి:

**సిద్దిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం**

**మీ భద్రతే మా ప్రాధాన్యత**







**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 16:**

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సిద్దిపేట జిల్లా పోలీస్ యంత్రాంగం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని వాహన షోరూమ్,పెట్రోల్ బంక్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ,ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.జిల్లాలోని షోరూమ్‌ల,బంకుల యజమానుల సహకారంతో, ప్రతి షోరూమ్ ప్రాంగణంలో మరియు పెట్రోల్ బంక్ ఆవరణలో రోడ్డు భద్రతా నియమాలను వివరించే బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి, చోదకులకు రోడ్డు నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించడం ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్నదే మా ఆకాంక్ష. షోరూమ్ స్టేక్ హోల్డర్స్ అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడంఅభినందనీ యం.వాహనదారులు కేవలం నిబంధనల కోసమే కాకుండా, తమ కుటుంబ సభ్యుల కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపిఎస్ సూచించారు.ప్రజలు పోలీసులకు సహకరించి, రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నాము. మీ భద్రతే మా ప్రాధాన్యత అని అన్నారు.

## నంగునూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు ఘనసన్మానం

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 16:**

నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ సాదుల పవన్ కుమార్ నియామకమైన సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్, నాయకుడిగా పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసిన పవన్ కు పదవి రావడం శుభసూచికం అన్నారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచి సంబరాలు జరిపినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జక్కుల నాగరాజ్ యాదవ్ ,ఎండీ గౌస్ ,కొంపల్లి విజయ్ ,అరవింద్ ,మల్లేశం పాల్గొన్నారు .



# రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది

**వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం చేసి రైతులకు ఇబ్బంది కలిగించవద్దు**

**మాచపూర్ లో సర్పంచ్ తో కలిసి సీసీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన**

**ఐకేపీ వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 16:**






రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందాని అందుకు అధికారుల తో పాటు ప్రతి ఒక్కరు సహకరించి ఈ యాసంగి సీజన్లో వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు చేపట్టాలని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఏడ్చినా రాజ్యం, ఎద్దు ఏడ్చినా ఎవసం బాగుపడదాని పేద్దలు చెప్పిన విషయాన్నీ గుర్తు చేస్తూ రైతుల కు ఇబ్బంది కలుగకుండా వడ్ల కొనుగోలు చేపట్టాలని ఈ రోజు ఐకేపీ ఆధ్వర్యంలో చెపట్టిన వడ్ల కొనుగోలు సెంటర్లు అయినా అల్లిపూర్, మాచాపూర్ కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి,సీసీ వైకుంఠం లతో కలిసి ప్రారంభించారు.అనంతరం అయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రనీకి రైతులు తీసుకువచ్చిన వడ్లను ఎ ఈ ఓ ల ద్వారా మ్యాచర్ చూసి సర్టిఫైడ్ చేసిన తరువాత పట్టిన వడ్లను తూకం వేసిన వెంటనే ధన్యన్ని రైస్ మిల్లర్లకు పంపే బాధ్యత ఏపీఎం,సీసీ లు తీసుకోవాలి తప్ప తాలు కటింగ్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు, సర్పంచ్ లు నూతనంగా నియమించబడిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ కి శాలువాతో ఘనంగా సన్మానించారన్నారు. అంతేకాకుండా మాచపూర్ సర్పంచ్ యట సత్య లక్ష్మి యాదగిరి తో కలిసి మాచపూర్ బీసీ కాలనీలో సీసీ రోడ్డుకి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంచరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు మణెమ్మ, యటసత్యలక్ష్మి యాదగిరి, ఉప సర్పంచ్ లు కోలన్ పాక శ్రీనువాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ లు పాకాల భూపతి రెడ్డి, నముండ్ల వినోద్,వార్డ్ మెంబెర్లు బోయిని సునీల్, అక్కి తిరుపతి, కాంగ్రెస్ మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, గొట్టిపర్తి చంద్, మహంకాళి యాదగిరి, ఇర్మల్ల ముత్యం, కోడెల నాగరాజు, ద్యగల భూమయ్య, రైతులు బోనాల మధు, రాజిరెడ్డి,నర్సింహా రెడ్డి, వనాకార్ రెడ్డి, దేవి రెడ్డి, మొట్ల బాబు, ఎర్ర బాలయ్య, కప్పర శ్రీనివాస్ రెడ్డి, దుర్గ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అపూర్వ స్పందన -- 35 మందికి ఉద్యోగావకాశాలు





**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి అపూర్వ స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు.కళాశాల టీ.ఎస్.కే.సి., టాస్క్ మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహించబడిందని తెలిపారు.ఈకార్యక్రమానికి 80 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరుకాగా, అందులో 35 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు.విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో వివిధ సంస్థల సహకారంతో ఇటువంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులతో పాటు ఇతర నిరుద్యోగులకు కూడా అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు .భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థల సహకారంతో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు జాబ్ మేళాలను కొనసాగిస్తామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థలలో తారా ప్రభుత్వ కళాశాల ఒకటిగా నిలుస్తూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వినోద్, టి.ఎస్.కే.సి కన్వీనర్ డాక్టర్ సుచిత్ర సింగ్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వాణి, టాస్క్ అధికారులు శ్రీనివాస్, మానస్, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రతినిధులు మహేష్ రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

రావోస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం 10వ తరగతి బోర్డు పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా స్కూల్ టాపర్స్‌గా నిలిచిన నక్షత్ర మరియు సహస్ర విద్యార్థులు 467/500 మార్కులు (93%) సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఇతర విద్యార్థుల్లో 12 మంది 90% పైగా, అలాగే 33 మంది 80% పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇది పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం.ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సీఈఓ పోల్సాని నిధిన్ రావు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. అంతేకాకుండా, వారి భవిష్యత్తు కోసం సరైన దిశలో ముందుకు సాగేందుకు కెరీర్ మార్గదర్శకత్వాన్ని కూడా అందించారు.ఈ కార్యక్రమంలో అకాడెమిక్ డైరెక్టర్ (ఘాజుజు టీమ్) లక్ష్మి రావు, అకాడెమిక్ అడ్వైజర్ పార్థసారథి, ఘాజుజు టీమ్ సభ్యుడు విజయ్, స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, మరియు ప్రిన్సిపాల్ నిఖిల్ రంగారాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థులందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# గండీడ్‌లో ఘనంగా 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' మండల సభ

**రైతు వేదికగా సమస్యల వెల్లువ... అభివృద్ధి దిశగా అధికారుల హామీ**



**గండీడ్, ఏప్రిల్ 16. అక్షర కలం :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి సభ ఘనవిజయాన్ని సాధించింది. ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా మారిన ఈ సభలో అధికారులు -- ప్రజల మధ్య నేరుగా సంభాషణ జరిగి, అభివృద్ధి దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా చర్చలు సాగాయి. జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, గండీడ్ మండల స్పెషల్ ఆఫీసర్ రవి శంకర్, తహసీల్దార్ మల్లికార్జున్ రావు, ఎంపీడీవో మంజుల, ఎంఈఓ జనార్ధన్ తో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు సభలో పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వివరించారు. సభలో పంటల సాగు సమస్యలు, సాగునీటి కొరత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లోపాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, విద్యుత్, తాగునీటి సమస్యలు వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా సీఈఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం అధికారుల బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. గండీడ్ మండల స్పెషల్ ఆఫీసర్ రవి శంకర్ మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ పాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై సమస్యలను వినడం, తక్షణ స్పందన ఇవ్వడం వంటి అంశాలతో సభ కొనసాగి, కార్యక్రమం ముగిసే సమయానికి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చూపిన చొరవపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భగవంతు రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయ వార్షిక సుదర్శన హోమం హాజరైన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 16 అక్షర కలం**

గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో శ్రీ అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయంలో లి వార్షిక సుదర్శన హోమం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. వార్షిక సుదర్శన హోమం సందర్భంగా ఎమ్మెల్యే పూర్ణకుంభం హోమంలో వేసి కార్యక్రమం నిర్వహించారు.అనంతర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది.వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూలమాలవేసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. వార్షిక సుదర్శన హోమం జరిగిన సందర్భంలో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, నాయకులు సుధాకర్, అంజనేయులు, సవారన్న, బాలు, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955